## రాచర్లలో విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభించిన మంత్రి

వరదయ్యపాలెం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:



వరదయ్యపాలెం మండల ప్రాంత అభివృద్ధిలో నేడు మరో చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. వరదయ్యపాలెం మండలంలోని రాచర్ల గ్రామంలో 220/132/33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంలు బుధవారం ప్రారంభించారు. రాచర్ల గ్రామంలో నిర్మించిన ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ (ఏపీ ట్రాన్స్‌కో) వారి 220/132/33 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ 2019లో ప్రారంభమై, గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఆగిపోయిన ఈ ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం రాగానే ప్రత్యేక శ్రద్ధతో పూర్తి చేసిందన్నారు. పారిశ్రామిక ప్రాంతానికి స్థానిక ప్రజలకు విద్యుత్ కోతలు లేని సరఫరాను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ సహకారంతో ఈ సబ్ స్టేషన్ ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ సబ్‌స్టేషన్ వల్ల ఇకపై మండలంలో లోవోల్టేజ్ సమస్యలకు చెక్ పడనుందని, అంతరాయం లేని విద్యుత్ సరఫరా నిరంతర విద్యుత్ అందుతుందన్నారు. సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం, సత్యవేడు తెలుగుదేశం పార్టీ ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పిన్నమరెడ్డి యుగంధర్ రెడ్డి, ఇతర పార్టీ ముఖ్య నాయకులు, అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. ఈ కార్యక్రమంలో ఏడు మండలాల తెలుగుదేశం మండల అధ్యక్షులు, వరదయ్యపాలెం ఎంపీపీ పద్మప్రియ దామోదర్ రెడ్డి, ఎంపీటీసీ సామర్ల భువనేశ్వరి హరి, వరదయ్యపాలెం మండల అధ్యక్షులు దిలీప్ రాయల్, జనసేన మండల అధ్యక్షుడు, చిరంజీవి యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి పవన్, భాజాపా సీనియర్ నాయకులు సిద్దులయ్య భాస్కర్ రెడ్డి పురుషోత్తం, దశయ్య, కన్నయ్య నాయుడు, ఎక్స్ ఎంపీపీ భారతి, డివిఎంసి నెంబర్ గుత్తి త్యాగరాజు, పరుచూరు మల్లికార్జున నాయుడు చిత్తూరు తిరుపతి జిల్లా జనసేన కార్యదర్శి తడ శ్రీనివాసులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ధరిత్రీ దినోత్సవం

చిత్తూరురూరల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:



చిత్తూరు సైన్సు సెంటర్ నందు ప్రపంచ ధరిత్రీ దినోత్సవంను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సైన్స్ సెంటర్ క్యూరేటర్ జయంతి, జిల్లా విద్యాశాఖాధికారి రాజేంద్ర ప్రసాద్, ఫారెస్ట రేంజర్ థామస్‌లు ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ముందుగా సైన్స్ మ్యూజియం ఆవరణలో జిల్లా విద్యాశాఖాదికారి, విద్యార్థులచే మొక్కలు నాటే కార్యక్రమంను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానవ మనుగడ ధరిత్రి పరిరక్షణతో ముడిపడివుందని, భూమి మానవుని వలన అనేక విపత్తులకు గురవుతుందని, దీనిని కాపాడుకోవడానికి విరివిరిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. చివరగా పర్యావరణ సమస్యలపై విద్యార్థులు వేసిన చిత్రాల ప్రదర్శన అందరినీ ఆకట్టుకొంది. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక పర్యావరణ విభాగ జిల్లా కన్వీనర్ సుధాకర్, ఆగస్త్యా ఫౌండేషన్ ఇన్‌స్ట్రక్టర్ మోహన్, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఫోటోరైటప్: 01 రూరల్(సిటిఆర్): పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలను నాటుతున్న డిఇవో

## 'సేవ్ సాయిల్' అవగాహన సైకిల్ ర్యాలీ

చిత్తూరురూరల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:



ఈశా వాలంటీర్లు, చిత్తూరు రైడర్స్ ప్రపంచ భూమి దినోత్సవం సందర్భంగా 'సేవ్ సాయిల్' అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేల క్షీణతపై అవగాహన పెంపొందించడం, స్థిరమైన భవిష్యత్తు కోసం మట్టిని సంరక్షించడం ర్యాలీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కాగా ఈ ర్యాలీ గాంధీ సర్కిల్ నుంచి ఎస్వీసెట్ కళాశాల వరకు సాగింది. ఈ సైక్లథాన్‌లో చిత్తూరు రైడర్స్‌కు చెందిన డా.జయంత్, అడ్వకేట్ ఏలుమలై, బ్యాంక్ మేనేజర్లు వాసు, రమేష్, ఆర్థో డాక్టర్లు భరత్‌రెడ్డి, సురేంద్రలతో పాటు ఈశా వాలంటర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా అడ్మిషన్లు

– జిల్లా విద్యాశాఖాధికారికి ఏఐఎస్‌ఎఫ్ వినతి

చిత్తూరురూరల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:

చిత్తూరు నగరంలో ప్రభుత్వనిబంధనలకు విరుద్ధంగా పాఠశాల అడ్మిషన్లు ప్రారంభమంటూ ముందస్తుగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని ఏఐఎస్‌ఎఫ్ నాయకులు జిల్లా విద్యాశాఖాధికారికి వినతి పత్రం అందజేసారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ 2026-27 సంవత్సరంకు సంబంధించి అడ్మిషన్ల ప్రారంభం, మా విద్యాసంస్థలలో చేరాలని నగరంలోని ప్రధాన కూడలిలో ప్రకటన రూపంలో ఫ్లెక్సీలను ఏర్పాటుచేసారన్నారు. రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాలలో తుంగలో తొక్కి ముందస్తుగా అడ్మిషన్ల ప్రారంభం అంటూ ఏర్పాటుచేసిన ప్రచార ఫ్లెక్సీల విద్యాసంస్థలపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేసారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ నాయకులు లోహిత్, గౌరవ్, లిఖిత్ తదితరులు పాల్గొన్నారు.

## కాశీ క్షేత్రం శ్రీకంఠ ఆశ్రమం పీఠాధిపతి కోడూరుకు రాక..

రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

కాశి పుణ్యక్షేత్రంలోని శ్రీ కంఠ ఆశ్రమ పీఠాధిపతి శ్రీ కంఠ బాబాజీ శర్మ సిద్ధాంతి గురువారం ఉదయం 10 గంటలకు రైల్వేకోడూరులోని అయ్యప్ప స్వామి దేవస్థానముకు రానన్నట్లు దేవస్థానం కార్యనిర్వహక అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, అర్చకులు డాక్టర్ సుదర్శన్ శర్మ సంయుక్త ప్రకటనలో తెలిపారు. గురువారం మధ్యాహ్నం వరకు పీఠాధిపతి దేవస్థానంలో బస చేసిన తర్వాత తిరుపతికి వెళ్లనన్నట్లు వారు తెలిపారు. హిందూ బంధువులు పీఠాధిపతిని కలిసేవారు శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం కు రావచ్చని పురోహితులు సుదర్శన్ శర్మ తెలిపారు.

## మీ సేవ కేంద్రం తరలించవద్దని తాసిల్దార్‌కు వినతి

పుల్లంపేట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:



పుల్లంపేట మండలంలోని కొత్తపేట పంచాయతీలోని మీసేవ కేంద్రాన్ని మండల కేంద్రమైన పులంపేటలో ఏర్పాటు చేసేందుకు అధికారులు అనుమతి ఇచ్చారని దీంతో మీ సేవ నిర్వాహకుడు కొత్తపేట పంచాయతీలో ఏర్పాటు చేయవలసిన మీసేవ కేంద్రాన్ని మండల కేంద్రంలో ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు తెలుసుకున్న కొత్తపేట గ్రామపంచాయతీ ప్రజలు బుధవారం పుల్లంపేట తాసిల్దార్ పుల్లారెడ్డి కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు, ఇప్పటికే మండల కేంద్రంలో ఒక ఆధార్ సెంటర్ సి ఎస్ సి సెంటర్ ఉన్నాయి అయితే కొత్తగా మీ సేవ కేంద్రం ఏర్పాటు వలన ఎవరికి లాభం చేకూర్చే విధంగా అధికారులు అనుమతిచ్చారు తెలపాలని పలువురు కోరుతున్నారు, కొత్తపేట పంచాయతీలో ఏర్పాటు చేస్తే ఆ చుట్టు పక్కల సుమారు 50 గ్రామాల ప్రజలు తమకు అవసరాల కోసం దగ్గరగా ఉంటుందని అందుకుగాను మీసేవ కేంద్రాన్ని తరలిస్తే జిల్లా సర్వోన్నతాధికారికి ఫిర్యాదు చేస్తామని కొత్తపేట గ్రామ ప్రజలు తెలిపారు.

## గ్రీన్‌వ్యాలీ స్కూల్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

రామకుప్పం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

స్థానిక గ్రీన్‌వ్యాలీ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు సర్టిఫికెట్లను ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు, ఎస్సై వెంకట మోహన్ అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్య యొక్క ప్రాధాన్యత గురించి వివరించారు. విద్యార్థులు విద్యపై మక్కువ చూపడంతో పాటు క్రమశిక్షణతో నడుచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ జ్యోతీశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## మైనర్ బాలిక అదృశ్యంపై పోలీసులకు ఫిర్యాదు

బైరెడ్డిపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

మండలంలోని తూర్పుగడ్డ గ్రామంకు చెందిన మైనర్ బాలిక అదృశ్యం అయిందని బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మంగళవారం రాత్రి ఒంటిగంట తర్వాత తన అమ్మమ్మ ఇంట్లో పడుకుని ఉన్న బాలికను ధర్మపురి గ్రామంకు చెందిన ముగ్గురు యువకులు కిడ్నాప్ చేసి ఉంటారని బాలిక తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గతంలో సైతం వీరు తమ కుమార్తెను ఇబ్బంది పెట్టారని పేర్కొన్నారు. తమ కుమార్తె జాడ కనిపెట్టాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు శిక్షణ కార్యక్రమం

కుప్పం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఒక కుటుంబం..ఒక పారిశ్రామికవేత్త కార్యక్రమంలో భాగంగా ఎంఎస్ఎంఇ, ప్రపంచ బ్యాంక్ సహకారంతో కుప్పం కడ కార్యాలయంలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమాలు గురు, శుక్రవారాల్లో నిర్వహించనున్నట్లు ప్రభుత్వవిప్, కడ పిఎసి ఛైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్ తెలిపారు. వెండర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం కింద నెట్ వర్కింగ్ అవకాశాలు, కొనుగోలు విధానాలపై అవగాహన, డిజిటల్ ఈ కామర్స్ ప్రొడక్ట్ లిస్టింగ్, శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.

## గుడిపాల మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి.

ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ ..

గుడిపాల : ఏప్రిల్ 22 ప్రభాతవార్త :



గుడిపాల మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేయడం జరుగుతుందని స్థానిక యువతకు స్థానికంగానే ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. బుధవారం నవీకరించిన గుడిపాల మండల పరిషత్ కార్యాలయాన్ని ప్రారంభించి, ఇటీవలే ఎంపీపీగా ఎన్నికైన గోళ్ల హరిప్రసాద్ చౌదరి అభినం దన సభలో పాల్గొని మాట్లాడారు. మండలంలో ప్రస్తుతం రెండు జాతీయ రహదారుల పనులు జరుగుతున్నాయని, ఇవి పూర్తయితే స్థానికంగానే అనేక కంపెనీలు వస్తాయన్నారు. స్థానికంగా చదువుకునే విద్యార్థులకు, యువతకు స్థానికంగానే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా కృషి చేస్తామన్నారు. అంతకుముందు చీలాపల్లి క్రాస్ నుండి తెదేపా, కూటమి నాయకులతో కలిసి భారీ ద్విచక్ర వాహన ర్యాలీగా గుడిపాలకు చేరుకొని నవీకరించిన మండల పరిషత్ కార్యాలయాన్ని, మండల అధ్యక్షుడు ఛాంబరును ప్రారంభించారు. కార్యక్రమంలో చుడా ఛైర్ పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవుల నాయుడు, ఎంపీడీవో శిరీష, మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్, సింగల్ విండో అధ్యక్షుడు ప్రతాప్ నాయుడు మాజీ ఎంపీపీ దీప శ్రీ అనిల్ కుమార్ కూటమి నాయకులు చిట్టిబాబు, జనసేన పార్టీ అధ్యక్షుడు రూప్ కుమార్, శంకర్ చౌదరి చల్ల గ్రామ కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారించండి.. ప్రాణాలు కాపాడండి




పలమనేరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదాల నివారించాలని, ప్రాణాలు కాపాడాలని పలమనేరు డిఎస్పీ డేగల ప్రభాకర్ పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ తుషార్ డూండీ ఆదేశాల మేరకు పోలీసులు, నేషనల్ హైవే అధికారులు, టోల్‌ప్లాజా సిబ్బందితో స్థానిక డిఎస్పీ కార్యాలయంలో మంగళవారం రాత్రి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరూ కలిసి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషిచేయాలన్నారు. ఈ సందర్భంగా నేషనల్ హైవే వారు పోలీసులకు రేడియం జాకెట్లు, బ్రీథ్ అనలైజర్లు, బాటెన్‌లైట్స్ అందజేశారు. ప్రజలు కూడా సహకరించి రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని డిఎస్పీ కోరారు. సిఐ మోహన్‌రెడ్డి, ఎస్ఐలు లోకేష్‌రెడ్డి, స్వర్ణతేజ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలి

సైకిల్ యాత్రికుడు విజయకలాం

పలమనేరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:



మన రాష్ట్రాన్ని మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దాలని వైబ్రెంట్స్ ఆఫ్ కలాం వ్యవస్థాపకుడు సైకిల్ యాత్రికుడు విజయ కలాం పిలుపునిచ్చారు. ఇదే సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచనల మేరకు సైకిల్ యాత్ర చేపట్టారు. ఏప్రిల్ 6న ప్రారంభమైన సైకిల్ యాత్ర తిరుపతి నుండి విశాఖపట్నం వరకు వివిధ జిల్లాలు నియోజకవర్గాల మీదుగా దాదాపు వెయ్యి కిలో మీటర్లు సాగి బుధవారం ఉదయం ముగింపు సందర్భంగా పలమనేరుకు చేరుకుంది. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద సంఘీభావ సమావేశం ఏర్పాటు చేశారు. మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా డ్రగ్స్ రహిత సమాజం ఏర్పాటు చేయాలని దాదాపు 500 మంది విద్యార్థులు, 30 మంది సిబ్బంది పాఠశాల ఆవరణలో వంద మీటర్ల జాతీయ జెండాతో ప్రతిజ్ఞ చేయించారు. పలమనేరు అర్బన్ సిఐ మోహన్‌రెడ్డి, జిల్లా లీగల్ టీమ్ ఇన్‌చార్జి గిరిబాబు సామాజిక నాయకుడు, లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జిలానీ, కో ఆర్డినేటర్ టివి రమణ, జెవిఎస్ నాయకురాలు ప్రమీల ,టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు మురళి, హెచ్ఎం షాంషీర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓచే ఉపాధి పనుల తనిఖీ

శాంతిపురం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త



మండలంలోని తుమ్మిశి పాత చెరువులో జరుగుతున్న ఉపాధిహామీ పనులను బుధవారం ఎంపిడిఓ ఎపిఆర్ కుమార్ తనిఖీ చేశారు. 3.20లక్షలతో చేస్తున్న పశువుల నీటికుంట పనులను పరిశీలించారు. కూలీలకు రోజుకు రూ307లు గిట్టుబాటు కూలీ లభించేలా చూడాలని ఆదేశించారు. కాగా పని ప్రాంతంలో మస్టర్లు, రిజిస్టర్లు లేకపోవడంతో ఎంపిడిఓ ఆగ్రహజంచారు. కాగా కూలీలు వేసవి దృష్ట్యా నీడవసతి, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, గడ్డపారలు అందించాలని కోరారు. కాగా ఎంపిడిఓ మాట్లాడుతూ మండలంలో రోజుకు రెండువేలమందికి ఉపాధి కల్పించాల్సి ఉండగా 800మంది మాత్రమే పనులు చేస్తున్నారన్నారు. విధుల్లో నిర్లక్ష్యం చూపిన ఎఫ్ఎలు ఆంజనేయులు, బాలకుమార్, జయకుమార్, జ్యోతి ప్రసాద్‌లకు నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. వీరిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు.

## విద్యపై చిన్నతనంనుంచే ఆసక్తి చూపాలి

శాంతిపురం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త



విద్యార్థులు చిన్నతనం నుంచే విద్యపై ఆసక్తి చూపాలని స్థానిక రాయల్ స్కూల్ కరస్పా ండె ంట్, ప్రిన్సిపాల్ రాఘవన్ సూచించారు. బుధవారం రాయల్ స్కూల్ 16వ వార్షికోత్సవంను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుపై శ్రద్ధ చూపాలన్నారు. పాఠశాలలో ఎంత బోధించినా సాయంత్రం పూట ఇళ్ల వద్ద పిల్లలచేత చదివించాలన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో హెచ్ఎం మాల రాఘవన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీమల్లేశ్వరస్వామి జాతరకు హాజరైన ఎమ్మెల్యే అమర్

వి.కోట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త



మండలంలోని జంగం గురవేపల్లి గ్రామంలో కురబ కులస్తులు నిర్వహిస్తున్న శ్రీ మైలారు మల్లేశ్వరస్వామి జాతరకు ఎమ్మెల్యే అమరనాథ్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. స్వామి వారిని ఆయన దర్శి ంచుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాచీన సంప్రదాయాలను కాపాడుకోవడం మన బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రామచంద్రనాయుడు, టిడిపి మండల అధ్యక్షుడు రాంబాబు, నేతలు ఈశ్వర్ గౌడ్, ధీరజ్, సోమశేఖర్, కోదండ, ఎంసి కృష్ణప్ప, జనసేన బాబు, కురబకులనేతలు, మండల ప్రముఖులు పాల్గొన్నారు.

## హెల్మెట్ పెట్టు-బహుమతి పట్టు
## లక్కీడ్రాప్ విజేతలను ప్రకటించిన ఎస్పీ



చిత్తూరుహెల్త్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:

జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో విజయం విద్యాసంస్థల సౌజన్యంతో నిర్వహించిన హెల్మెట్ పెట్టు-బహుమతి పట్టు కార్యక్రమం లక్కీడ్రాప్ విజేతలను బుధవారం ఎస్పీ తుషార్ డూడి ప్రకటించారు. జిల్లా పోలీసు గెస్ట్‌హౌస్‌లోని కాన్ఫరెన్స్ హాలులో బుధవారం ఏప్రిల్ 6 నుండి మే 3వ తేదీ వరకు విజయం విద్యాసంస్థలు సౌజన్యంతో నిర్వహిస్తున్న హెల్మెట్ పెట్టు-బహుమతి పట్టు కార్యక్రమంలో రెండు వారాల లక్కీ డిప్ కార్యక్రమం బుధవారం జరిగింది. గత రెండు వారాలుగా హెల్మెట్ ధరించి వాహనాలు నడిపిన వారు నమోదు చేసిన వివరాల ఆధారంగా లక్కీడిప్ నిర్వహించి మొత్తం 7 విభాగాల్లో విజేతలను ఎంపిక చేసి వారి పేర్లను ఎస్పీ ప్రకటించారు. ఈ మేరకు విజేతలకు త్వరలో బహుమతులు అందించడం జరుగుతుందని ఎస్పీ తుషార్ డూడి పేర్కొన్నారు. ఎఎస్పీ డాక్టర్ తరుణ్ పహ్వా, ఏఆర్ ఎఎస్పీ ఎస్ఆర్ రాజశేఖర్‌రాజు, చిత్తూరు డిఎస్పీ వెంకటనారాయణ, ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ నిత్యబాబు తదితరులు పాల్గొన్నారు.

## విధినిర్వహణలో నౌషాద్ సేవలు మరువలేనివి..

పెద్దపంజాణి ఏప్రిల్ 22 ప్రభాతవార్త: ప్రదానోపాధ్యాయుడిగా విధినిర్వహణలో నౌషాద్‌సేవలు మరువలేనివని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. బుధవారం నిడిగుంట జెడ్పీహైస్కూల్ హెచ్ఎం నౌషాద్ పదవీవిరమణ సందర్భంగా ఆయనను ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. విధినిర్వహణలో ఆయన నిబద్ధతతో నిజాయతీతో పనిచేసారన్నారు. పాఠశాల రూపురేఖలను సైతం ఆయన ఆధ్వర్యంలో మార్చడం జరిగిందన్నారు. పాఠశాలకు ఆయన స్వంతంగా కిటికీలు, తలుపులు, బాత్‌రూములు, వాటర్ సంపు ఏర్పాటుచేయడంతో పాటువిద్యార్థులకు ఉపాధ్యాయులకు ఏలోటులేకుండా కృషిచేశారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## రైతులకు గిట్టుబాటు ధరలు అందించాలి

- ఎఎంసిఛైర్మన్ జిఎం రాజు

కుప్పం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త



కుప్పం చంద్రన్న మార్కెట్ యార్డుకు పంటలను తీసుకువచ్చే రైతులకు మండీల యజమానులు గిట్టుబాటు ధరలు కల్పించాలని ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు ఆదేశించారు. బుధవారం వేకువజామున ఆయన కుప్పం మార్కెట్ యార్డును సందర్శించారు. ఈసందర్భంగా రైతులు తీసుకువచ్చిన పంట దిగుబడులు పరిశీలించారు. టమోటా పంటకు గిట్టుబాటు ధరలు వచ్చేలా చూడాలని ట్రేడర్లను ఆదేశించారు. టమోటాలను బాక్సుల్లో అధికంగా నింపరాదని తూకంకు సరిపడా కాయలు మాత్రమే నింపాలని సూచించారు. సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో రైతుల సంక్షేమం కోసం అన్ని చర్యలు చేపడ్తామన్నారు.

## సిఎం చొరవతో తీరిన గ్రామస్తులు చిరకాల వాంఛ

– పెద్దింటి కొటాలుకు 50లక్షలతో సిసి రోడ్డు

కుప్పం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త



మండలంలోని వానగుట్టపల్లి పంచాయతీ పెద్దింటి కొటాలు గ్రామస్తుల చిరకాల వాంఛను సిఎం చంద్రబాబునాయుడు తీర్చారు. ఏళ్ల తరబడి ఆ గ్రామంకు రోడ్డు లేకపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడేవారు. విషయం తెలుసుకున్న సిఎం చంద్రబాబు నాయుడు గ్రామంలో రోడ్డు నిర్మాణంకు యాభై లక్షల నిధులు మంజూరు చేశారు. దీంతో బుధవారం నూతనంగా సిసి రోడ్డు నిర్మాణ పనులను టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్ భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్‌మునిరత్నం, పికెఎం ఉడాఛైర్మన్ డాక్టర్ సురేష్‌బాబుల ఆదేశాలతో గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జ్ శివకుమార్, కార్పోరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి, తెలుగుయువత అధ్యక్షుడు కనకరాజ్, కో క్లస్టర్ ఇన్‌చార్జ్ వేడి, నేతలు చలపతి, సంతోష్ పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత

బంగారుపాళ్యం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:

చెన్నై-బెంగళూరు జాతీయ రహదారి మొగిలి ఘాట్ వద్ద బుధవారం అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యంను పోలీసులు పట్టుకున్నారు. చిత్తూరు నుండి బెంగళూరుకు అక్రమంగా 440 బస్తాలు రేషన్ బియ్యంను తరలింపు చేపట్టారు. అందిన సమాచారం మేరకు ఎస్ఐ టి.ప్రసాద్ లారీని నిలుపుదల చేసి అందులో తరలిస్తున్న బియ్యంను స్వాధీనం చేసుకున్నారు. ఈ బియ్యం బస్తాల విలువ సుమారు 4.5 లక్షల రూపాయలు వుంటుందని చెప్పారు. ఈ కేసుకు సంబంధించి నిందితుడు కిరణ్‌కుమార్ పరారీలో వున్నాడు. ఈ మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నలుగురు దొంగలకు జైలు

బంగారుపాళ్యం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:

చెన్నై-బెంగళూరు ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణ పనుల వద్ద అక్రమంగా ఐరన్ రాడ్లను దొంగలించిన కేసులో నలుగురికి జైలు శిక్ష పడినట్లు ఇన్స్‌పెక్టర్ కత్తి శ్రీనివాసులు తెలిపారు. ఊటువంక గ్రామ సమీపం హైవే నిర్మాణ పనుల వద్ద నిల్వ వుంచిన ఐరన్ సెంట్రింగ్ ప్లేట్లు, కమ్ములను 2024 ఆగస్టు 29న దొంగతనం జరిగింది. ఈ కేసుకు సంబంధించిన నిందితులు బైరెడ్డిపల్లి మండలం జంగాల అగ్రహారంకు చెందిన నేతాజీ(23), చిత్తూరు రూరల్ మండలం కమ్మపల్లి గ్రామం కుమార్(21), అదే గ్రామంకు చెందిన ప్రకాష్(24), కమ్మపల్లి హరిజనవాడకు చెందిన వేణుగోపాల్(19)లను అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరచినట్లు తెలిపారు. న్యాయమూర్తి ఉమాదేవి సదరు ముద్దాయిలకు ఒక సంవత్సరం జైలు శిక్ష విధించినట్లు సిఐ తెలిపారు.

## రైతులకు రాయితీతో వ్యవసాయ పనిముట్లు

కుప్పం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త




రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రాయితీతో వ్యవసాయ పనిముట్లను అందజేస్తోందని మండల వ్యవసాయాధికారి ఫయాజ్ బాషా తెలిపారు. వ్యవసాయ పనిముట్లు అవసరమైన రైతులు తమ పేర్లను రైతుసేవా కేంద్రాల్లో లేదా వ్యవసాయశాఖ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని సూచించారు. యాభైశాతం రాయితీతో మినీ ట్రాక్టర్లు, రోటోవేటర్లు, మడకలు, కలుపుతీసే పనిముట్లు, అన్ని రకాల స్ప్రేయరు ్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు ఏదేని సందేహాలు ఉంటే తనను సంప్రదించాలన్నారు. వివరాలకు 8331057784నెంబరుకు ఫోన్‌లేదా వాట్సప్‌చేయవచ్చని తెలిపారు.

## నాటుసారాతయారు చేస్తున్న ముగ్గురు అరెస్ట్ : డిఎస్పీ

కుప్పం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

మండలంలోని దాసేగానూరు పంచాయతీ బలమండకొట్టం గ్రామం వద్ద నాటుసారా తయారీ కేంద్రంపై మంగళవారం అర్ధరాత్రి కుప్పం డిఎస్పీ పార్థసారథి ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈసందర్భంగా నాటుసారా తయారు చేస్తున్న గ్రామస్తులు లక్ష్మీపతి, రఘుపతి, కృష్ణప్పలను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వీరు తమ సొంత వ్యవసాయ పొలంలో నాటుసారా తయారు చేస్తున్నట్లు గుర్తించామని డిఎస్పీ తెలిపారు. నిందితులను విచారించగా తమిళనాడులో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా సారా తయారీ చేస్తున్నట్లు తేలిందన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమ మైనింగ్, ఇసుక తయారీ, రవాణా, గంజాయి విక్రయాలు, నాటుసారా తయారీ, విక్రయాలు చేపడితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఏదేని సమాచారం ఉంటే ప్రజలకు డిఎస్పీ 9346010144, కుప్పం అర్బన్ సిఐ 9440900733, రూరల్ సిఐ 9440796737నెంబర్లకు సమాచారం అందించవచ్చన్నారు. 24గంటలు తాము ప్రజలకు అందుబాటులో ఉ ంటామని చెప్పారు.

## ప్రభుత్వ బడులు ప్రగతికి నిలయాలు

పెనగలూరు ఏప్రిల్ 22 ప్రభాతవార్త



రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలం ఊరి బడిలోనే విద్యార్థులను చేర్పిద్దాం, చక్రంపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లేబాకు గోపాల కృష్ణ ఊరి బడి విద్యార్థుల ఉన్నతికి ఊతమని చక్రంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లేబాకు గోపాల కృష్ణ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు విద్యాశాఖ ఆదేశాల మేరకు ఖబడి పిలుస్తోందిఖ అలాగే యుటిఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఖప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం ఊరిబడిని కాపాడుకుందాం కార్యక్రమంలో భాగంగా పెనగలూరు మండలం చక్రంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని చక్రంపేట గ్రామంలో విద్యార్థుల నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకత ను తెలిపే కరపత్రాలు పంపిణి చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరి ప్రసాద్, అన్వర్ బాష, మహేంద్ర, సుదర్శన్, శివ నరసింహులు, కృష్ణ కుమారి, ప్రమీల, శ్రీవాణి, పరిమళ, షబానా, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా జాతర ఏర్పాట్లు పూర్తి...

రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలోని పాత బజార్ నందు గురువారం నుండి జరగనున్న గంగమ్మ తల్లి జాతరకు భారీ ఏర్పాట్లను ఆలయ కమిటీ పూర్తి చేశారు. ముఖ్యంగా పట్టణంలోని ప్రధాన వీధుల్లో అత్యాధునిక విద్యుత్తులైట్లను ఏర్పాటు చేసి అంగరంగ వైభవంగా రూపకల్పనకు సంసిద్ధం చేశారు. పట్టణంలో బుధవారం సాయంత్రం నుండి శుక్రవారం వరకు భారీగా గంగమ్మ జాతరను నిర్వహించనున్నారు. పోలీసులు జాతర ఏర్పాట్లును పరిశీలించి సీసీ కెమెరాలు, పోలీసు సిబ్బందిని అప్రమత్తంగా నిర్వహించనున్నారు. ఈ జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలో జరగకుండా రేణిగుంట డిఎస్పి రైల్వేకోడూరు సిఐలు చంద్రశేఖర్ మరియు శ్రీనివాసులు, ఎస్సై లక్ష్మీ ్మ ప్రసాద్ రెడ్డిలు భద్రత ఏర్పాట్లను పరిశీలించారు.

# తిరుపతి డివిజన్

## విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని చాటిచెప్పిన మహనీయుడు రామానుజాచార్యులు



తిరుపతి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన మహానుభావుడని రామానుజాచార్యులు పేర్కొన్నారు. సమానత్వం, భక్తిమార్గం, సామాజిక సంస్కరణల కోసం ఆయన చేసిన సేవలు అమూల్య మైనవని వివరించారు. తిరుపతిలో రామానుజాచార్యుల జయంతి వేడుకలు బుధవారం ఉదయం రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాధ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కళాకారులు రామా నుజుల విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు 120 సంవత్సరాలు జీవించి, శ్రీవైష్ణవ సంప్రదాయ అభివృద్ధికి విశేష కృషి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగస్థలి ప్రతినిధులు పొన్నాల జెజిరెడ్డి, లోక ప్రభాకర్ నాయుడు, కొట్టే సుబ్రహ్మణ్యం రెడ్డి, పురోహితుడు సురేష్ స్వామి, తులసి రామ్ నాయుడు, చిత్రపు హనుమంతరావు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయండి.!

### ఏఐటియూసి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కెవై రాజా డిమాండ్



చంద్రగిరి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా గల ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటి యూసి నియోకవర్గ ఇన్‌చార్జ్ కెవై రాజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక టవర్ క్లాక్ సెంటర్‌లోని శ్రీవారి ఆటో స్టాండ్ డ్రైవర్ల సమస్యలపై బుధవారం సంధిపుట్టి బాలకృష్ణ అధ్యక్షతన ఏఐటి యూసి సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఈ నెల 26 నుండి 3 రోజులు తిరుపతిలో నిర్వహించతలపెట్టిన ఏఐటియూసి రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా ఏఐటియూసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములు మాట్లాడుతూ ప్రజాసేవకు అంకితమైన ఆటో డ్రైవర్లకు పోలీసు, ఆర్టీఏల చలానా సమస్యలు వెంటాడుతున్నట్లు తెలిపారు. విద్యార్హతతో సంబంధం లేకుండా నైపుణ్యం కలిగిన ప్రతి ఆటో డ్రైవర్‌కు డ్రైవింగ్ లైసెన్స్ మంజూరు చేయాలని కోరారు. ఆటో యూనియన్ నాయకులు కొత్తపాటికోటిరెడ్డి, వెంకటేష్, శేఖర్, ఫయాజ్, భగవత్‌లు పాల్గొన్నారు.

## అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ హెల్ప్‌లైన్‌ను సద్వినియోగం చేసుకోండి : సిఐ సురేష్‌కుమార్

చంద్రగిరి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:



అత్యవసర పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ పోలీస్ హెల్ప్ లైన్ నంబర్లను సద్వినియోగం చేసుకోవాలని సిఐ సురేష్ కుమార్ అన్నారు. ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు.. ఏ.రంగంపేట సమీ పంలోని దాసరి ఆడిటోరి యంలో బుధవారం శక్తి టీమ్ "మీ భద్రత మా బాధ్యత" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలపై తరచూ చోటుచేసుకునే వేధింపులు, అన్యాయాలను నియంత్రించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. మహిళల రక్షణకు చట్టపరమైన హక్కులను వివరించారు. మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుగు వేసి సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురాగలిగితే మీకు రక్షణగా ఎల్లప్పుడూ తాము కట్టుబడి వుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## ధరణిని కాపాడుకోవడం మనందరి బాధ్యత

### -రూరల్ యాక్షన్ ఫర్ సోషల్ సంస్థ చిట్టిబాబు

చిత్తూరురూరల్,ఏప్రిల్ 22ప్రభాతవార్త: ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని బుధవారం ఉదయం పాలసముద్రం మండలం వనదుర్గాపురం పంచాయతి బట్టుఇండ్లలో నిర్వహించారు. అమ్మాక్స్ చిత్తూరు, సహకారంతో రూరల్ యాక్షన్ ఫర్ సోషల్ సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించారు. వనదుర్గాపురం పంచాయతి, బట్టు ఇండ్లు ,రాజుల ఇండ్లు, ఎస్సీ కాలనీల్లో భూమిని కాలుష్యం నుండి రక్షి ంచడం ఈ రోజు యొక్క ముఖ్య ఉద్దేశం అని, భూమిని కాపాడటానికి మనం అనుసరించాల్సిన ముఖ్యమైన అంశాలు పాటించాలని చిట్టిబాబు సూచించారు. వ్యర్థాలను ,ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని,వస్తువులను పారేయకుండా వీలైనంత వరకు తిరిగి ఉపయోగించడం , వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం ముఖ్యమన్నారు. భూమిని కాపాడుకొనే విధానం, ప్లాస్టిక్ నిర్మూలన, చెట్లపెంపకం తదితర విషయాలను పర్యావరణ ప్రేమికులు సుబ్రహ్మణ్యం యాదవ్, భూమిహిత కార్యక్రమము నిర్వహణ సంస్థ, కోఆర్డినేటర్ చిట్టిబాబు, నిర్వాహకులు వరదరాజులు, భూమిహితులు పాల్గొన్నారు.

## అక్షరమే ఆయుధం .. జ్ఞానమే నీ లక్ష్యం

### ఎంఈఓ శ్రీవరం లలితకుమారి



చంద్రగిరి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: అక్షరమే ఆయుధం, జ్ఞానమే నీ లక్ష్యం, అక్షరం నేర్చుకుందాం ప్రపంచాన్ని గెలుచుకుందామనే నినాదంతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని ఎంఈఓ శ్రీవరం లలితకుమారి అన్నారు. మండల పరిధిలోని ఎం.కొంగరవారి పల్లిలో బుధవారం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎం.కొంగరవారిపల్లి, మామండూరు, నడింపల్లి, ముంగిలిపట్టు, మొరవపల్లి ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో లభిస్తున్న నాణ్యమైన విద్యాబోధన, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు విద్యా సామగ్రితో పాటు "సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర" కిట్, తల్లికి వందనం, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, మనబడి మన భవిష్యత్తు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 భాస్కర్‌బాబు, టీచర్లు పాల్గొన్నారు.

## భాష్యకార్ల సన్నిధిలో సాత్తుమొర



తిరుమల,ఏప్రిల్ 22(ప్రభాతవార్త)ప్రతినిధి: శ్రీవారి ఆలయంలో బుధవారం భాష్యకార్ల సాత్తుమొర ఘనంగా జరిగింది. రామానుజుల వారు జన్మించిన వైశాఖ మాస ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని ప్రతి ఏటా భాష్యకార్ల సాత్తుమొర నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఉదయం భాష్యకార్లను ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఆ తరువాత నడదారిలోని భాష్యకార్ల సన్నిధిలో వైభవంగా అభిషేకం చేపట్టారు. ఆనంద నిలయంలో విమాన ప్రాకారం చుట్టూ ప్రదక్షిణ చేశారు. రాత్రి భాష్యకార్లవారి సన్నిధిలో సాత్తుమొర నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ పారుపత్తేదార్ హిమశ్రీ, ఆలయ పేష్కార్ రామకృష్ణ,అర్చకులు పాల్గొన్నారు.

## ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ - క్రిస్టల్ బ్లడ్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో ఆధునిక బ్లడ్ బ్యాంక్ ప్రారంభం



తిరుపతి హెల్త్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్, క్రిస్టల్ బ్లడ్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన వరల్డ్ క్లాస్ బ్లడ్ బ్యాంక్ సౌకర్యాన్ని ప్రారంభించారు. ఈ బ్లడ్ బ్యాంక్ ప్రారంభం ఈరోజు ఉదయం 11 గంటలకు హాస్పిటల్ ప్రాంగణంలో జరిగింది. ముఖ్య అతిథిగా తిరుపతి జిల్లా డిఎం హెచ్ఓ డా. వి. బాలకృష్ణ నాయక్ హాజరై ప్రారంభించారు. గౌరవ అతిథిగా హరి ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్, డిస్ట్రిక్ట్ సేల్స్ లైసెన్సింగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అథారిటీ, తిరుపతి డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. వి. బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో రోగులకు సురక్షిత రక్తం అందుబాటులో ఉండడం అత్యంత ముఖ్యమైన విషయం. ఈ దిశగా ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్, క్రిస్టల్ బ్లడ్ సెంటర్ తీసుకున్న ఈ ముందడుగు అభినందనీయమని తెలిపారు. హరి ప్రసాద్ మాట్లాడుతూ నాణ్యమైన రక్త నిల్వలు, సరైన విధానాలతో నిర్వహించబడే బ్లడ్ బ్యాంక్ ప్రజలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ ప్రతినిధులు డా. శ్రీధర్ మూని సిటిఓ, డా. సునంద కుమార్ రెడ్డి మేనేజింగ్ డైరెక్టర్, డా.ఎస్వి ప్రసాద్ మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ ప్రాణాలను రక్షించడంలో రక్తదానం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. డా. ఎల్ ఆర్ నాయుడు, ఎం.డి క్రిస్టల్ బ్లడ్ సెంటర్ మాట్లాడుతూ ఈ బ్లడ్ బ్యాంక్‌లో ఆధునిక రక్త సేకరణ, స్క్రీనింగ్, కంపోనెంట్ సెపరేషన్, సురక్షిత నిల్వ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే రక్తం అందించే విధంగా అన్ని ఏర్పాట్లు చేయబడ్డాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్టర్ హాస్పిటల్ యాజమాన్యం, వైద్యులు, సిబ్బంది మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్, క్రిస్టల్ బ్లడ్ సెంటర్ ఈ కార్యక్రమం ద్వారా సమగ్రమైన, నాణ్యమైన ఆరోగ్య సేవలను ప్రజలకు అందించడానికి తమ నిబద్ధతను మరోసారి చాటాయి.

## రాచర్లలో సబ్‌స్టేషన్‌ని ప్రారంభించిన మంత్రి



సత్యవేడు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: సత్యవేడు నియోజకవర్గంలోని శ్రీసిటీ, ఏపీఐసీసీఐ పరిశ్రమలు, గృహ అవసరాల కోసం 125 కోట్ల భారీ వ్యయంతో నిర్మించిన 220/132/33కేవీ సబ్‌స్టేషన్ ప్రారంభోత్స వానికి విచ్చేసిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌కి సత్యవేడు టీడీపీ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ కూరపాటి శంకర్‌రెడ్డి, టీడీపీ నాయకులు కార్యకర్తలతో భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం రాచర్లలో నిర్మించిన సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రితో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు విద్యుత్ కోతలు లేని సరఫరాను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ సహకారంతో ఈ సబ్‌స్టేషన్‌ని ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం కూరపాటి శంకర్‌రెడ్డి మాట్లాడుతూ సత్యవేడు నియోజకవర్గంలో రాచర్ల వద్ద 125 కోట్లతో నిర్మించిన 220కేవీ సబ్‌స్టేషన్‌ని ప్రారంభించిన మంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ సబ్‌స్టేషన్ వల్ల పరిశ్రమలతో లో ఓల్టేజీ సమస్యతో గ్రామాల్లో ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందుతుందన్నారు. కార్యక్రమంలో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, సత్యవేడు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 26న వాసవి అమ్మవారి జయంతి

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 22 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిలోని బహాదూరుపేటలోనూ, బజారు వీధిలో వెలసిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయాల్లో అమ్మవారి జయంతి వేడుకలను నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నట్లు నిర్వాహకులు గురువారం తెలిపారు.ఈ మేరకు బుధవారం బహాదూరుపేట శ్రీకన్యకాపరమేశ్వరి దేవస్థానంకు సంబంధించిన శ్రీ వాసవి ఆర్యవైశ్యసమాజం ఓ ప్రకటనలో ఈ నెల 26న అమ్మవారి జయంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు.

## యథాతథం నిర్ణయంపై బిజెపి ధన్యవాదాలు



శ్రీకాళహస్తి,ఏప్రిల్ 22 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహుకేతుదోష నివారణ రూ.500ల పూజలను సామాన్యభక్తుల సౌకర్యార్థం యథాతథంగా నిర్ణయించుటకు నిర్ణయం తీసుకోవటం అభినందనీయమని బిజెపి పార్టీ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. రూ.500ల రాహుకేతుదోష నివారణ పూజలను రద్దు చేయటంతో బిజెపి ఇఓను కలసి ఈ పూజలు సామాన్యులకు అందుబాటులో ఉన్నదని దీనిని రద్దు చేయటం పట్ల సనాతన ధర్మకం కోసం పుట్టిన పార్టీ బిజెపి అని జిల్లా ఉపాధ్యక్షుడు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి వివరించారు.పూజల రద్దు నిర్ణయాన్ని దేవస్థానం ధర్మకర్తల మండలి రద్దు చేసుకోవటం అభినందనీయం అన్నారు.ఈ నిర్ణయంపై పున: పరిశీలించిన స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి, ధర్మకర్తల మండలి ఛైర్మెన్ కొట్టెసాయి, ఆలయ ఇఓ బికె వెంకటేశులకు ధన్యవాదాలు తెలిపారు.

## విద్యార్థి విద్యార్థుల వీడ్కోలు సమావేశం



తొట్టంబేడు ఏప్రిల్ 22 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం ఇలగనూరు గ్రామ ప్రైమరీ పాఠశాల నుంచి ఆరవ తరగతి హై స్కూల్ కి వెళ్ళు విద్యార్థిని విద్యార్థులకు బుధవారం పాఠశాలలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఐదవ తరగతి విద్యార్థులు తమ ప్రైమరీ పాఠశాల జ్ఞాపకాలని గుర్తు చేసుకుని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో పంచుకున్నారు. ఈ పాఠశాల ఐదవ తరగతి విద్యార్థుల వ వీడ్కోలు ఆవేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ బాబు విద్యార్థులు పాల్గొని విద్యార్థులకు వీడ్కోలు పలికారు. ఆ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఆటపాటలతో కార్యక్రమాన్ని ముగించారు.

## దోపిడీ కేసులో నిందితుడు అరెస్ట్

తిరుపతి,ఏప్రిల్ 22ప్రభాతవార్త: మెటర్నిటీ ఆసుపత్రి సమీపంలో బిక్షాటన చేస్తున్న మహిళపై దోపిడీ జరిగిన ఘటనలో నిందితుడ్ని వెస్ట్ పోలీసులు అరెస్ట్ చేశారు. తిరుపతి రూరల్ మండలం గాంధీ పురం కు చెందిన వివేక్ జాషువా ఫిర్యాదుపై దోపిడీకి పాల్పడిన వ్యక్తి పుల్లంపేట మండలం కు చెందిన నూక ఆదినారాయణ రెడ్డి ని అరెస్ట్ చేశారు. నిందితుడు తిరుపతి అర్బన్ ఆటోనగర్ ఉప్పరపాలెం వద్ద నివాసముంటున్నట్లు వెస్ట్ సిఐ పి.రామకృష్ణ తెలిపారు.

## డి.యం.పురంలో ఘనంగా ధరిత్రీ దినోత్సవం



కార్వేటినగరం,ఏప్రిల్ 22 ప్రభాతవార్త: కార్వేటినగరం మండలం డి.యం.పురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధువారం ఎర్త్‌డే(ధరిత్రీ దినోత్సవాన్ని)ఘనంగా నిర్వహించారు. ఇన్‌చార్జి హెచ్‌యం సరస్వతి ఆధ్వర్యంలో చెట్లు నాటండి,భూమిని కాపాడండి,ప్లాస్టిక్‌కు నో చెప్పండి అంటూ విద్యార్థులు వినూత్న కార్యక్రమాలు చేపట్టారు.ఎక్కడ చూసినా జనం జనం పెరుగుతోందిలా దినం దినం పెరిగేనా భూకమతం అంటూ సాంఘీకశాస్త్ర ఉపాధ్యాయులు బొజ్జా రాము,సైన్సు ఉపాధ్యాయులు రాములు,పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టవలసిన కార్యక్రమాలు వివరించారు. .కార్యక్రమంలో ఉపాధ్యాయులు కళైవాణి, మాలతి, సుమతి,సరస్వతి,వ్యాయామ సంచాలకులు కిశోర్‌కుమార్,హరి,రంజిత్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడిగా చాట్ల వెంకటేశ్వర్లు



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి జిల్లాకు చెందిన చాట్ల వెంకటేశ్వర్లును మానవ హక్కులు మరియు అవినీతి వ్యతిరేక అసోసియేషన్‌లో శ్రీకాళహస్తి మండల అధ్యక్షునిగా నియమించినట్లు ఆ సంస్థ జాతీయ అధ్యక్షుడు గుండారెడ్డి మల్లికార్జున రెడ్డి,జాతీయ బోర్డు ఆఫ్ డైరెక్టర్ రొడ్డా తిరుపతయ్య తెలిపారు. వారు మాట్లాడుతూ, సామాజిక సేవా భావనతో పనిచేస్తున్న చాట్ల వెంకటేశ్వర్లు తన పదవికి న్యాయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, సమాజసేవకు కట్టుబడి పనిచేస్తానని వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

## జనసేన సభ్యత్వం ఉంటేనే సమస్యలు పరిష్కరిస్తాం : మునికుమార్

తిరుపతి హెల్త్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

జనసేన పార్టీ నేతలు ఐరాల మండలంలో ప్రభుత్వ పాఠశాల భవనాన్ని దౌర్జన్యంగా ఆక్రమించారని జనసేన పార్టీ నిర్వహించే జనవాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేస్తే నీకు సభ్యత్వం ఉందా అని అడిగారని, అయితే జనసేన పార్టీ నాయకులు రాబోయే ఎన్నికల్లో జనసేన సభ్యత్వం ఉండే వారిని మాత్రమే ఓటు అడగాలని ఐరాల మండలం దివిటివారి పల్లెకు చెందిన ముని కుమార్ సూచించారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జనసేన పార్టీ నాయకులు అధికారాన్ని అడ్డుపెట్టుకొని చేస్తున్న ఆకృత్యాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడమే తాను చేసిన నేరమా అని ప్రశ్నించారు. పాఠశాల భవనాన్ని కాపాడాలని తాను చేస్తున్న ప్రయత్నానికి అడ్డంకులు సృష్టించడమే కాక, తన తల్లిదండ్రులు ఉంటున్న ఇంటిని కూడా కబ్జా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ధనాన్ని ప్రజా సంక్షేమం కోసం ఖర్చు చేయకుండా వేసిన సీసీ రోడ్డుపైనే మళ్లీ సిసి రోడ్డు వేసి డబ్బులు దండుకుంటున్నారని ఆరోపించారు.

## రాయలసీమకు నీటి ప్రాజెక్టులు కేటాయింపుకు చర్యలు తీసుకోవాలి

### - రాయలసీమ మేధావుల ఫోరం కన్వీనర్ పురుషోత్తం రెడ్డి




తిరుపతి హెల్త్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

అమరావతి రాజధానిగా అభివృద్ధి చేసుకోవడం మంచి పరిణామమేనని, అయితే అభివృద్ధి వికేంద్రీకరణ దిశగా చర్యలు తీసుకుంటూ వెనుక బడిన రాయలసీమకు నీటి ప్రాజెక్టులను కేటాయించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాయలసీమ మేధావుల ఫోరం కన్వీనర్ పురుషోత్తం రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బహుళార్థక ప్రయోజనాలు కలిగిన నీటి ప్రాజెక్టులు ముసాయిదా ప్రణాళికల వద్ద ఆగిపోవడం జరుగుతోందని, రాయలసీమ ప్రాంతం సస్యశ్యామలంగా మారడానికి కూటమి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అమరావతి రాజధానిగా ప్రభుత్వ కార్యాల యాలు ఏర్పాటు చేసుకోవాలని, కానీ రాజధాని నగరాన్ని నిర్మించడానికి వేలకోట్ల రూపాయల నిధులను ఖర్చు చేయడం పట్ల పునరాలోచించుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని కోరారు. స్వీయ అభివృద్ధి చెందే విధంగా అమరావతికి రూపకల్పన చేయాలని, అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా ప్రాంతాల అభివృద్ధికి ముసాయిదా ప్రణాళికను ఏర్పాటు చేయాలన్నారు.

## చంద్రారెడ్డి మరణం బాధాకరం : ఎమ్మెల్యే

శ్రీకాళహస్తిరూరల్ ఏప్రిల్ 22 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి రూరల్ మండలంలోని బొక్కసంపాళ్లెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ పల్లమాల చంద్రారెడ్డి అకాల మరణం పట్ల స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ నిన్నటి వరకు మన మధ్యే ఉండి, పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేసిన ఆయన అకాల మరణం చెందడం పార్టీకి, వ్యక్తిగతంగా నాకు తీరని లోటు అన్నారు. ఆయన స్వగ్రామానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించాను. ఈ కష్టకాలంలో వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని కోరారు.

## గర్భవతులకు క్రమం తప్పకుండా టీకాలు వేయించండి



రామచంద్రాపురం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: గర్భవతులకు, బాలింతలకు, కిషోర బాలికలకు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని ఇమ్యూనజేషన్ అధికారి డాక్టర్ శాంతకుమారి అన్నారు. బుధవారం కుప్పం బాదూరు పిహెచ్‌సి, నెత్తకుప్పం హెల్త్ సెంటర్‌లలో ఆమె టీకాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా టీకాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో వ్యాక్సినేషన్ చేయడం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పిహెచ్‌సికి వచ్చే రోగుల పట్ల ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పూర్ణిమ, డిపిహెచ్‌ఓ మంజుల, సూపర్‌వైజర్ మురళి, తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంతి పోలీసు సంఘ ఎన్నికల్లో సుబ్రహ్మణ్యం విజయం

తిరుపతి రవాణ, ఏప్రిల్ 22 ప్రభాత వార్త



తిరుపతి జిల్లా విశ్రాంతి పోలీసు అధికారుల సంఘ ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా నిర్వహించారు. సంఘానికి కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకునేందుకు ఈ ఎన్నికలు చేపట్టారు.ఈ ఎన్నికల్లో రెండు ప్యానెల్లు పోటీ పడ్డాయి. ఒక ప్యానెల్‌కు సి. సుబ్రహ్మణ్యం నాయకత్వం వహించగా, మరో ప్యానెల్‌కు చౌలేశ్వరయ్య నాయకత్వం వహించారు. సభ్యుల మధ్య ఆసక్తికరమైన పోటీ నెలకొంది.ఓటింగ్ అనంతరం జరిగిన లెక్కింపులో సి. సుబ్రహ్మణ్యం ప్యానెల్ విజయం సాధించగా, ఆయనను సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.

## తమిళనాడుకు మద్యం బాటిల్స్ తీసుకెళుతున్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు



విజయపురం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: మండలంలోని గాండ్లకండ్రిగ గ్రామం చెక్‌పోస్టు వద్ద విజయపురం ఎస్ఐ వెంకటసుబ్బయ్యతో పాటు హెడ్ కానిస్టేబుల్ దేవరాజులు, కానిస్టేబుల్ జయచంద్ర, శివకుమార్‌లు వాహనాలు తనిఖీ చేస్తుండగాతమిళనాడుకు చెందిన ఇద్దరు వ్యక్తులు ఆంధ్రప్రదేశ్‌కి చెందిన మద్యం బాటిల్స్ తీసుకు వెళుతుండగా వారి వద్ద 32 క్వాటర్ బాటిళ్ళను స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. పట్టుబడిన వారిలో తమిళనాడుకు చెందిన పట్టాభి రామాపురం గ్రామానికి చెందిన రాజగోపాల్ కుమారుడు ఆర్.పయణి, తిరుత్తని తాలూకాకు చెందిన రాధాకృష్ణ కుమారుడు కాశీనాథన్‌లుగా గుర్తించినట్లు తెలిపారు.

## యస్వీయూలో డ్రోన్ పైలట్ శిక్షణ పూర్తి

### విద్యార్థులకు సర్టిఫికెట్లు



తిరుపతి విద్య ఏప్రిల్ 22 ప్రభాత వార్త

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో రూసా ఫేజ్-2 సహకారంతో నిర్వహించిన రిమోట్ పైలట్ శిక్షణా కార్యక్రమం బుధవారం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.మార్చి 2 నుంచి ప్రారంభమైన ఈ శిక్షణా కార్యక్రమంలో విశ్వవిద్యాలయానికి అనుబంధ కళాశాలల నుంచి 40 మంది విద్యార్థులు రెండు బ్యాచ్‌లుగా పాల్గొని డ్రోన్ టెక్నాలజీ,రిమోట్ పైలటింగ్‌లో ప్రాక్టికల్ మరియు థియరీ పరిజ్ఞానం సంపాదించారు.ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్వీయూ రిజిస్ట్రార్ భూపతి నాయుడు మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో డ్రోన్ టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ కే. ధర్మారెడ్డి, రూసా ఫేజ్-2 కోఆర్డినేటర్ ప్రొఫెసర్ కె.వి. సుచరిత, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు, రూసా సీఈఓ వంశీకృష్ణ, పీబీసీ ఏరో హబ్ లిమిటెడ్ డైరెక్టర్ ప్రణవ్‌కుమార్, ప్రొఫెసర్ వెంకటరామయ్య, శిక్షకులు సాయి, లోకేష్ రెడ్డి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలను ప్రోత్సహిస్తూ క్రీడా సామాగ్రి పంపిణీ



శ్రీకాళహస్తి ఏప్రిల్ 22 ప్రభాత వార్త

శ్రీకాళహస్తి జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల రాష్ట్ర స్థాయి క్రీడలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రగతి పత్రాల ను బుధవారం అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుపతి జిల్లా బి.జె.పి మాజీ అధ్యక్షులు చంద్రప్ప పాఠశాలను సందర్శించి రాష్ట్రస్థాయిలో క్రీడలలో అత్యుత్తమ ప్రతిభకనబరిచిన విద్యార్థులకు ప్రగతి పత్రాలను అందజేశారు. అనంతరం విద్యార్థులకు దాదాపు రు.12వేల విలువచేసే క్రీడాపరికరాలను పాఠశాల ప్రాధానోపాధ్యా యులు శతీగల వెంకటయ్యకు బహుకరించారు. క్రీడా ఉపాధ్యాయులు ఎన్. వెంకటముని,ఇందిరమ్మల కృషిని కొని యాడారు. ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైతు ఆదాయం పెంపే లక్ష్యం: డా. పి.వి. సత్యనారాయణ

తిరుపతి విద్య ఏప్రిల్ 22 ప్రభాత వార్త

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం తిరుపతిలో దక్షి ణ మండల పరిశోధన మరియు విస్తరణ సాంకేతిక సలహా మండలి సమావేశాలు రెండు రోజులపాటు (ఏప్రిల్ 22, 23) బుధవారం ప్రారంభమయ్యాయి.దక్షి ణ మండలంలోని తిరుపతి, అన్నమయ్య, వై.ఎస్.ఆర్. కడప, ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు, చిత్తూరు జిల్లాల నుంచి పరిశోధన, విస్తరణ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు, అభ్యుదయ రైతులు కలిసి మొత్తం 185 మంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయం పరిశోధన సంచాలకులు డా. పి.వి. సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ఆదాయాన్ని పెంచే కొత్త మార్గాలను అన్వేషించడం అత్యవసరమని, నూతన వంగడాల అభివృద్ధి, వ్యవసాయ యాంత్రీకరణలో పరిశోధనలు బలోపేతం చేసి రైతులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమములో ఎస్. ప్రసాద రావు, ఐ. మురళి, సత్యవాణి, యమ్. సుబ్రమణ్యేశర రావు,జి. శివన్నారాయ, బి స్వాతి, రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## విద్యాధన ట్రస్ట్ పథకం పునఃప్రారంభం చేయాలి

### జేపీసీ రాష్ట్ర అధ్యక్షులు హేమాద్రి యాదవ్



తిరుపతి విద్య ఏప్రిల్ 22 ప్రభాత వార్త

టీటీడీ ఆధ్వర్యంలోని జూనియర్ కళాశాలల విద్యార్థులకు విద్యాధన ట్రస్ట్ ద్వారా ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ పథకాన్ని పునఃప్రారంభించాలని ఏపీ స్టూడెంట్స్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హేమాద్రి యాదవ్ విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన టీటీడీ జేఈఓ శరత్ ని కలిసి వినతి పత్రం సమర్పించారు. గతంలో 2007, 2008, 2009 విద్యా సంవత్సరాల్లో విద్యాధన ట్రస్ట్ ద్వారా టీటీడీ జూనియర్ కళాశాలల విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు అందించిన విషయాన్ని గుర్తుచేశారు. ఆ సమయంలో పేద , మధ్యతరగతి విద్యార్థులకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని తెలిపారు. పాఠ్య పుస్తకాలు సమయానికి అందించడం ద్వారా విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెరుగుతుందని, డ్రాప్‌అవుట్ రేటు తగ్గుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గార్లపాటి శ్రీధర్, గిరిజన జన సమాజ్ వ్యవస్థాపకులు మహేంద్ర నాయక్, రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ జ్యోతి ప్రకాష్, ఆంధ్ర స్టూడెంట్స్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ వెంకటేష్, సోమశేఖర్ తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

## బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండాలి: డీఈఓ




తిరుపతి విద్య, ఏప్రిల్ 22 ప్రభాత వార్త

బడి ఈడు పిల్లలందరూ తప్పనిసరిగా పాఠశాలలో చేరి విద్యను అభ్యసించాలని జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్. కుమార్ సూచించారు.స్థానిక బైరాగి పట్టెడలోని మహాత్మా గాంధీ మున్సిపల్ హై స్కూల్‌లో బుధవారం నిర్వహించిన బడి పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, వచ్చే విద్యా సంవత్సరంలో మరింత మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశా లల్లో చేర్పించేందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. పరంధామ నాయుడు, తిరుపతి అర్బన్ మండల విద్యాశాఖ అధికారులు కె. బాలాజీ, బి. భాస్కర్ నాయక్, సర్వ శిక్ష అభియాన్ జిల్లా అధికారులు కే. ధనంజయులు నాయుడు, చంద్రశేఖర్ నాయుడు, ఐఈ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ డి. రామానాయుడు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. హేమాద్రి బాబు, ఉపాధ్యాయులు బండి మధుసూదన రెడ్డి, పి. రేణుకాదేవి, ఎం. షబానా బేగం, పి.డి.పి. విజయ్ కుమారి, బండి శకుంతల తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లకూరులో పోషణ పక్వాడా



పెళ్లకూరు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: పెళ్లకూరులో స్థానికంగా ఉన్న పెళ్లకూరు మిట్ట అంగనవాడి కేంద్రంలో బుధవారం నాడు పోషణ పక్వాడా కార్యక్రమాన్ని సిడిపిఓ ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ శంకరయ్య పాల్గొని సంయుక్త కుటుంబ వ్యవస్థ యొక్క ప్రాముఖ్యతను, చిన్నపిల్లల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. సిడిపిఓ ఉమామహేశ్వరి అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి పిల్లలకు పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని పిల్లలకు చిన్నతనం నుంచి పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని అక్కడ ఉన్న అంగన్వాడి సిబ్బందికు పిల్లల తల్లిదండ్రులకు తెలియజేశారు.

## ప్రసాద్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే



పెళ్లకూరు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: మండలంలోని కానూరు రాజుపాలెం గ్రామానికి చెందిన టిడిపి నేత నెలవల ప్రసాద్‌కు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఘన నివాళులు అర్పించారు. పెళ్లకూరు మండలం టిడిపి బీసీ సెల్ అధ్యక్షులుగా ఉన్న నెలవల ప్రసాద్ ఇటీవల అనారోగ్య కారణాలతో కన్నుమూశారు. బుధవారం కానూరు రాజుపాలెంలో జరిగిన ఉత్తర క్రియలు కార్యక్రమంలో ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ నెలవల ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పేరం. రమేష్ నాయుడు, బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దల నరేందర్ రెడ్డి, మండల తేదాపా అధ్యక్షులు సంచి కృష్ణయ్య, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళీకృష్ణ రెడ్డి, స్వర్ణముఖి నది ఆయకట్టు చైర్మన్ ప్రసాద్ నాయుడు, పేరం మధునాయుడు, కృష్ణమ నాయుడు, మదన్ నాయుడు, కందమూడి శివకుమార్ సిద్దులయ్య నాయుడు, పాలచూరు మాధవరెడ్డి పాల్గొని నెలవల ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## వ్యాలిడేషన్ యాక్ట్‌ను రద్దు చేయాలి



సూళ్లూరుపేట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ పెన్షనర్స్ దేశవ్యాప్త పిలుపు మేరకు షారోట్లోని కెఆర్‌పి గ్యారేజ్ వద్ద బుధవారం శ్రీహరికోట రిటైర్డ్ ఎంప్లాయిస్ వారు గేటు మీటింగు నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా రిటైర్ ఉద్యోగులు నిర్వహిస్తున్న ఆందోళనలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ముఖ్యంగా ప్రభుత్వం జారీ చేసిన వాలిడేషన్ యాక్ట్ వెనక్కి తీసుకోవాలని, ఎనిమిదవ పే కమిషన్‌లో పెన్షనర్స్ యొక్క సమస్య కూడా చేర్చాలని పాత పెన్షనర్ దార్లకు ఎలాంటి నష్టం చేకూర్చకూడదని న్యూ పెన్షన్ వాళ్లకు కూడా ఓల్డ్ పెన్షన్ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు.

## పోలీస్ స్టేషన్‌ను వాటర్ కూలర్ బహుకరణ



సూళ్లూరుపేట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్‌కు నూతన వాటర్ కూలర్‌ను ప్రముఖ పారిశ్రామిక వేత్త కొండేపాటి గంగా ప్రసాద్ దాతృత్వంతో అంద జేశారు. బుధవారం స్థానిక సీఐ ఎం మురళి కృష్ణ చేతుల మీదుగా ప్రారంభించారు. వాటర్ కూలర్‌ను పోలీస్ స్టేషన్‌కు బహుకరించిన కొండేపాటి గంగా ప్రసాద్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గంట అజయ్ కుమార్ పాల్గొన్నారు.

## విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

సూళ్లూరుపేట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: విద్యార్థులకు వేసవసరాలు ప్రకటించడంతో వీరి పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని స్థానిక సీఐ ఎం మురళీకృష్ణ సూచించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సెలవుల్లో విద్యార్థులు తమ సరదాలు తీర్చుకునేందుకు నీటి గుంటలు, చెరువులు, బావులులలో ఈత ఆడేందుకు వెళ్తుంటారన్నారు. వారికి లోతు తెలియక ప్రమాదాలు బారిన పడుతుంటారని చెప్పారు. అలాగే ఈ సమయంలోనే చెడు వ్యాసనలకు బానిసలు అయ్యే అవకాశాలు మెండుగా ఉంటాయని అన్నారు. మోటార్ బైక్లను తీసుకొని లైసెన్స్ లేకుండా మితిమీరిన వేగంతో ప్రయాణించడం ప్రమాదాల బారిన పడడంతరచూ జరుగుతూ ఉంటుందని అన్నారు.

## గర్భవతులు పౌష్టిక ఆహారం తీసుకోవాలి



వెంకటగిరి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : గర్భవతులు చిన్నారులు తప్పనిసరిగా పోషక ఆహారం తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఈగ కిరణ్ తెలిపారు. పట్టణంలోని అంగన్వాడి కేంద్రాల్లో పోషన్ పకోడాపై విద్యార్థుల తన్నులతో సమావేశం నిర్వహించారు. చిరుధాన్యాల ఆహారం ద్వారానే అందరూ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రతి ఒక్కరూ చిరుధాన్యాలను ఆహారంలో చేర్చుకోవాలని, తద్వారా మంచి ఆరోగ్యం అందుతుందని సిడిపిఓ అన్నారు. పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారం ఇవ్వాలని, భవిష్యత్ తరాలకు కూడా నాణ్యమైన ఆహారం అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. మొబైల్ స్క్రీన్ ఎక్కువగా చూడటం వల్ల నేత్ర సంబంధిత సమస్యలు చిన్నారులకు వస్తాయని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల అభివృద్ధికి కృషి చేస్తున్నారయని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో అంగన్వాడి తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా బస్సును ప్రారంభించిన టిడిపి కన్వీనర్



వాకాడు, ఏప్రిల్ 22 ప్రభాత వార్త: మండలం లోని కొండూరు గ్రామం లోని బుధవారం తెలుగు దేశం పార్టీ మండల కన్వీనర్ దువ్వూరు మధు సూదన్‌రెడ్డి, ఆర్‌టిసి సిబ్బందితో నూతనంగా ఎక్స్‌ప్రెస్ బస్‌ను ప్రారంభించారు. మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ గూడూరు శాసన సభ్యులు, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పాశం సునీల్ కుమార్ ఆశీస్సులతో కొండూరు నుండి అందల మాల, పలు గ్రామాలు మీదుగా రోజుకు రెండు సార్లు నెల్లూరు ఎక్స్‌ప్రెస్ బస్సు తిరుగుతుందన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో బస్సు రావడం కోసం ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకొని ఆర్టీసీ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నూతనంగా బస్సును ఏర్పాటు చేసినందుకు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ దువ్వూరు మధుసూదన్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, మాజీ సర్పంచ్ కదూరు రామయ్య, టిడిపి నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాల ఆహారం ద్వారానే ఆరోగ్యం



బాలాయపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: చిరుధాన్యాల ఆహారం ద్వారానే అందరూ ఆరోగ్యంగా ఉంటారని సూపర్వైజర్ శేషమ్మ తెలిపారు. మండలంలోని యాచారం, నిడిగల్లు అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమంపై అంగన్వాడి కార్యకర్తలకు, బాలింతలు, గర్భవతులకు అవగా హన కల్పించారు. ప్రతి ఒక్కరూ చిరుధాన్యాలను ఆహారంలో చేర్చుకోవాలని, తద్వారా మంచి ఆరోగ్యం అందుతుందని సిడిపిఓ అన్నారు. పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారం ఇవ్వాలని, భవిష్యత్ తరాలకు కూడా నాణ్యమైన ఆహారం అందించేందుకు కృషి చేస్తున్నామని ఆమె తెలిపారు. సెల్ఫోన్ చూపిస్తూ చిన్నారులుకు ఆహారం తినిపించవద్దని దీంతో మానసిక సమస్యలు ప్రమాదం పొంచి ఉందని ఆమె తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో అంగన్వాడి తదితరులు పాల్గొన్నారు.

## బెటాలియన్ కానిస్టేబుల్‌కు... జైలు శిక్ష, జరిమానా

వెంకటగిరి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: మండలంలోని వల్లివేడు వద్ద ఉన్న తొమ్మిదవ పోలీస్ పేటాలియన్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న షేక్ నూర్ ఆజాద్ భాష తోటి కానిస్టేబుల్ అసభ్యకరంగా ప్రవర్తించడంతో ఈ కేసులో రెండు సంవత్సరాలు జైలు శిక్ష పదివేల రూపాయలు జరిమానా విధిస్తూ జూనియర్ జడ్జి విష్ణువర్మ తీర్పు చెప్పారు. షేక్ నూర్ అంజాద్ భాష 27వ తేదీన అప్పుడు ఎస్ఐ జిల్లాని కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. కేసు నిరూపణ కావడంతో కానిస్టేబుల్ జైలు శిక్ష జరిమానా విధిస్తూ జూనియర్స్ విష్ణువర్మ తీర్పు చెప్పారు. ఏపీపీ స్వాతిరెడ్డి ప్రాసిక్యూషన్ తరపున న్యాయవాదిగా వ్యవహరించారు.

## వెట్టిచాకిరీ కార్మికులకు పునరావాసం కల్పించిన జిల్లా కలెక్టర్



తిరుపతి కలెక్టరేట్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్, లేబర్ శాఖల అధికారుల సమన్వయంతో తిరుపతి గ్రామీణ ప్రాంతంలోని పలు ప్రదేశాలలో నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో 60 మంది వెట్టి చాకిరీ కార్మికులను గుర్తించి సురక్షితంగా రక్షించారు. ఒడిశా రాష్ట్రానికి చెందిన వలస కుటుంబాలు పుదిపట్ల గ్రామంలోని ఇటుక బట్టీలో ఐదు నెలలుగా పనిచేస్తున్నాయి. ప్రతి కుటుంబానికి రూ.45,000 అడ్వాన్స్ ఇచ్చి వారానికి కేవలం రూ.1,000 చెల్లిస్తూ, వారిని బానిసలుగా చేసుకుంటున్నారు. ఇటుక బట్టీల యాజమా న్యం కార్మికులను తరలించే ప్రయత్నం చేసినప్పటికీ, కలెక్టర్ తక్షణమే వ్యూహాన్ని మార్చి రెవెన్యూ, కార్మిక శాఖ అధికారులు, డీఎస్పీ, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, స్థానిక పోలీసుల బృందాలను పంపి కార్మికులను ట్రేస్ చేసి సురక్షితంగా కలెక్టర్ కార్యాలయానికి తరలించారు. మహిళలు, పిల్లలతో సహా మిగిలిన వారిని గుర్తించి రక్షించి ఆహారం, ఆశ్రయం, భద్రత వంటి తక్షణ సహాయాన్ని అందించారు. రక్షించబడిన కార్మికులకు బుధవారం విడుదల సర్టిఫికెట్లు జారీ చేసి, పునరావాసానికి అర్హత కల్పించి, అనంతరం సురక్షి తంగా రైలు ద్వారా ఒడిస్సాకు తరలించారు. వెట్టి చాకిరీ వ్యవస్థ నిర్మూలన చట్టం, 1976 ప్రకారం విచారణ ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. బట్టి యజమానులు మరియు వారి అనుచరులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి, దర్యాప్తు కొనసాగించాలని ఆదేశించారు. ఇటువంటి కార్మికులను గుర్తించి రక్షించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్, రెవెన్యూ, పోలీస్, కార్మిక శాఖ, వైద్య శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం తలరాత మార్చుతున్న సిఎం

– ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ – 30 కోట్లతో ఇన్నర్ రింగ్ రోడ్డు పనులకు భూమిపూజ



కుప్పం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: సిఎం చంద్రబాబునాయుడు అభివృద్ధి, సంక్షేమం ద్వారా కుప్పం నియోజకవర్గ తలరాతను మార్చుతున్నారని ప్రభుత్వవిప్, కడ పిఎసి ఛైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. బుధవారం 30కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఇన న్నర్ రింగ్ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక డికెపల్లి చెరువుకట్ట వద్ద భూమి పూజ చేసారు. ఈసందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడారు. 2014–19మధ్య కాల ంలోనే కుప్పంలో ఇన్నర్ రింగ్ రోడ్డు పనులకు సిఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు. అయితే తదనంతరం వచ్చిన వైఎస్సార్సీ ప్రభుత్వం ఈరోడ్డును పూర్తి చేయకపోగా కనీసం రోడ్లపై ఏర్పడ్డ గుంతలకు తట్టమట్టి కూడా వేయలేదన్నారు. ప్రస్తుతం ఫేస్ 2 పనులను చేపట్టి మరో నాలుగు నెలల్లో ఫేస్ 3పనులు కూడా ప్రారంభించి త్వరగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టామన్నారు. కుప్పంలో ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించిన ఘనత సిఎం చంద్రబాబుకే దక్కుతుంద న్నారు. కుప్పం మున్సిపాలిటీని దేశంలోనే ఓ ఆదర్శ మున్సిపాలిటీగా మార్చేందుకు చర్యలు చేపట్టారన్నారు. సింగపూర్ సంస్థ సుహానాతో డిజైన్లు రూపొందించడంతో పాటు అంచెల ంచెలుగా కుప్పం పట్టణ రూపురేఖలు మార్చబోతున్నారన్నారు. కార్యక్రమంలో కమీషనర్ శ్రీనివాసరావు, టిటిడి బోర్డుసభ్యుడు వైద్యం శాంతారాం, కన్వీనర్ ఆర్.చంద్ర శేఖర్, ఎఎంసిఛైర్మన్ జిఎం రాజు, రెస్కోఛైర్మన్ ప్రతాప్, మున్సిపల్‌ఛైర్మన్ సెల్వరాజ్, కడ సభ్యుడు రాజ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ డా. సుధీర్, కౌన్సిలర్లు జిమ్‌దాము, వేలు, సోమశేఖర్, క్లస్టర్ ఇన్‌చార్జ్ కన న్నన్, మాజీ ఎఎంసిఛైర్మన్ సత్యేంద్రశేఖర్, మాజీ సర్పంచ్ డికెపల్లి మణి, కార్పోరేషన్ డైరెక్టర్ తిరుమగళ్, జనసేన ఇన్‌చార్జ్ నరేష్, గంగమ్మగుడి డైరెక్టర్ జయరాంనాయుడు, నేతలు దేవా, మంజు, మల్లయ్యనాయుడు, లోకేష్ పాల్గొన్నారు.



## నారా భువనేశ్వరికి ఘన స్వాగతం...

రేణిగుంట ఏప్రిల్ 22 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరికి రేణిగుంట విమానాశ్రయంలో బుధవారం అపూర్వ స్వాగతం లభించింది. నారా భువనేశ్వరి ని విమానాశ్రయంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెకు శ్రీ కాళహస్తి కలంకారి శాలువను కప్పి ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. నియోజకవర్గ పరిస్థితులను ఆమెకు

## రాష్ట్రాన్ని చెత్త రహిత రాష్ట్రంగా... మార్చడమే లక్ష్యం: గంజి మాధవయ్య



పుత్తూరు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : రాష్ట్రాన్ని చెత్త రహిత రాష్ట్రంగా మార్చడమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరక్టర్ గంజి మాధవయ్య అన్నారు. రూరల్ మండలం పరిధిలోని తడుకు పంచాయతీలోని హరిజనవాడలో బుధవారం ఆయన స్వచ్ఛ రథాన్ని ప్రారంభించారు. స్వచ్ఛ రథం గ్రామాలను సందర్శించి స్థానికుల నుంచి ప్లాస్టిక్, కాగితాలు, లోహం తదితర పొడి వ్యర్థాలను సేకరించి దానికి బదులుగా బియ్యం, పప్పులు, సబ్బులు వంటి నిత్యావసర వస్తువులను ప్రజలకు అందిస్తుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యం అరికట్టడంతో పాటు వ్యర్థాలను వాటి మూలం వద్దనే వేరు చేయడాన్ని ప్రోత్సహించేందుకు స్వచ్ఛరథం కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్టు తెలిపారు. దీని వల్ల గ్రామాల్లో వ్యర్థాలు పేరుకుపోవడం తగ్గుముఖం పట్టి చెత్త రహిత గ్రామాలనే లక్ష్యాన్ని సాధించడం సులభమవుతుందన్నారు. పొడి చెత్తకు బదులుగా నిత్యావసర వస్తువులు ఇవ్వడం వల్ల ప్రజల్లో రీసైక్లింగ్ విధానాన్ని ప్రోత్సహించం, ఆరుబయట చెత్త వేసే అలవాటును మాన్పించడం సాధ్యమవుతుందని వివరించారు. అనంతరం గ్రామస్తుల నుంచి పొడి చెత్తను సేకరించి వారికి స్వయంగా మాధవయ్య నిత్యావసర వస్తువులు అందించారు. కార్యక్రమంలో పార్టీ రూరల్ విభాగం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాలాజీ, హేమంత్‌కుమార్, ఎంపిడిఓ శ్రీదేవి, టిడిపి నాయకులు ఆది మందడి, అమర్‌నాథ్, అంగన్వాడి టీచర్ విమల, సచివాలయ సిబ్బంది పవిత్ర, దీప్తి, హేమాద్రి తదితరులు పాల్గొన్నారు.

## 2023 నోటిఫికేషన్‌పై మోజెందుకో!?

-టిటిడి ఉద్యోగాల భర్తీలో స్థానికులకు అన్యాయం ! -పాత నోటిఫికేషన్ రద్దుకు డిమాండ్



తిరుమల, ఏప్రిల్ 22 ప్రభాత వార్త ప్రతినిధి: టిటిడి ఛైర్మన్‌గా భూమన కరుణాకర్ రెడ్డి ఉన్న సమయంలో తలెత్తిన ఇంజినీర్ ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్‌ను ఇప్పుడు అమలుచేయాలని చూడటం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజా బోర్డు పెద్దలు ఆ నోటిఫికేషన్ భర్తీచేయాలని ప్రయత్నించడం విమర్శలకు తావిస్తోంది. దీని వల్ల రాయలసీమ ప్రాంత నిరుద్యోగులు నష్ట పోయే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. 2023 నవంబర్ 23 న 56 టెక్నికల్ ఉద్యోగాలకు టిటిడి నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందులో 17 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, 10 అసిస్టెంట్ ఇంజినీర్, 19 అసిస్టెంట్ టెక్నికల్ ఆఫీసర్ పోస్టులు భర్తీ చేస్తున్నట్టు పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో ఆన్ లైన్ దరఖాస్తులకు అవకాశం కల్పించారు. అయితే కొంత మంది ముందుగానే ఉద్యోగాల కోసం పోస్టుకు 50 లక్షలు రూపాయల వసూలు చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. దీంతో అప్పట్లో బ్రేక్‌వేశారు. అయితే తాజాగా అప్పటి 2023 దరఖాస్తు దారులకు రానున్న మే నెల 10వ తేదీన రాతపరీక్షలు పెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. పాత నోటిఫికేషన్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేస్తే జోన్ వైస్ పోస్ట్ భర్తీకి విఘాతం కలుగుతోంది. దీనివల్ల రాయలసీమ, తిరుపతి జిల్లాకు చాలా నష్టం కలుగుతుంది. పాత నోటిఫికేషన్ రద్దు చేసి ప్రభుత్వ కొత్త జిఓ ప్రకారం లోకల్ రిజర్వేషన్ అమలు చేస్తూ కొత్త నోటిఫికేషన్ ఇవ్వాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ తాజా జిఓ ప్రకారం జోన్ ప్రకారం ఇస్తే రాయలసీమకు ,తిరుపతి వాసులకు అందరికీ న్యాయం జరుగుతుందని అంటున్నారు.

## గంగజాతరకు అంకురార్పణ...కొడు స్థంభం ఏర్పాటు



పలమనేరు, ఏప్రిల్ 22,ప్రభాతవార్త: పలమనేరులో అత్యంత వైభవంగా జరిగే గంగజాతరకు బుధవారం అంకురార్పణ చేశారు. బుధవారం ఇందుకు సంబంధించి గంగమ్మగుడి ఆవరణలో ఆలయ కమిటీ చైర్మన్ శ్రీధర్‌నాయుడు, పాలక వర్గ సభ్యులు కొడు స్థంభం నాటి పసుపు కుంకుమలతో పూజలు చేశారు. మేనెల 15 న గంగజాతరవరకు ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరుగకుండా విజయవంతం కావాలని అమ్మవారిని మనసావాచా కోరుకున్నారు. ఈ నెల 30న గంగచాటు. మే నెల 14న అమ్మవారి శిరస్సు ఊరేగింపు, 15 న గంగజాతర, 16న అమ్మవారి జలధి ఉత్సవం ఉంటుంది. గంగచాటు రోజు నుండి మహిళలు ప్రతిరోజూ మారెమ్మగుడి ఆవరణలో పొంగళ్ళు నిర్వహించి అమ్మవారికి ధూపదీప నైవేద్యాలతో చీరసారెలు సమర్పించి పూజలు నిర్వహిస్తారు. నాటిన కొడు స్థంభాన్ని జాతర అనంతరం తొలగిస్తారు.

## రూ.1.20 కోట్ల విలువైన 501 ఫోన్లు రికవరీ :ఎస్పీ



చిత్తూరు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: జిల్లా పోలీసులు చాట్‌బాట్ ద్వారా 14వ దశలో 1.20 కోట్ల రూపాయల విలువైన 501 మొబైల్ ఫోన్లను రికవరీ చేయడంతో ఎస్పీ తుషార్ డూడి బాధితులకు బుధవారం మొబైల్ ఫోన్లను అందజేశారు. చిత్తూరు పోలీస్ గెస్ట్‌హౌస్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 14 దశల్లో సుమారు 9.55 కోట్ల రూపాయల విలువైన 4,607 మొబైల్ ఫోన్లను రికవరీ చేయడం జరిగిందన్నారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుండి సైతం మొబైల్ ఫోన్లను రికవరి చేసి బాధితులకు అందించడం జరిగిందన్నారు. ఇతర రాష్ట్రాల నుండి మొబైల్ ఫోన్లు తీసుకోవడానికి చిత్తూరుకు రాని వారికి ప్రత్యేకంగా కొరియర్ ద్వారా ఫోన్లను ఇంటికి చేర్చుతున్నామన్నారు. మారుతున్న జీవనశైలిలో మొబైల్ ఫోన్ వినియోగం ఎక్కువ కావడంతో మన జీవనశైలిలో ఒకటిగా మారిందన్నారు. ఫోన్లు పోగొట్టుకున్న వారి బాధ వర్ణనాతీతమని, మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వారు ఎలాంటి ఫిర్యాదు లేకుండా పోలీసు స్టేషన్‌కు వెళ్ళే అవసరం లేకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా ఇంట్లో కూర్చొని చిత్తూరు పోలీసు వారి సిఇఐఆర్ ఎసేవల ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను మళ్ళీ పొందవచ్చునన్నారు. మొబైల్ పోగొట్టుకున్న బాధితులు సిఇఐఆర్ సేవలు పొందడానికి 9440900004 నెంబర్‌ను సంప్రదిస్తే సిఇఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయడానికి సహాయ సహకారాలు అందిస్తారన్నారు. జిల్లాలో 14వ విడతలో 501 మొబైల్ ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందించడం సంతోషంగా వుందన్నారు. జిల్లా క్రైమ్ ఇన్స్‌పెక్టర్ ఉమామహేశ్వర్‌రావుతో పాటు టెక్నికల్ సిబ్బంది బాపూజీ, రఘురామన్‌ల ఆధ్వర్యంలో మొబైల్ ఫోన్లను రికవరీ చేయడం జరిగిందన్నారు.

## పోలీసు పెట్టి కేసులపై వ్యాపారస్తుల అసంతృప్తి



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: శ్రీకాళహస్తిలో పోలీసులు వ్యాపారస్తులపై నిత్యం పిట్టి కేసులు నమోదు చేస్తూ కోర్టు రమ్మనటంపై బుధవారం రాత్రి జరిగిన శ్రీకాళహస్తి జ్ఞాన ప్రసూనాంబ కిరణా చిల్లర వర్తకుల సేవా సంఘం సమావేశం అధ్యక్షుడు ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సభ్యులు వెంకటగిరి బస్టాండు, ఆర్‌టిసి బస్టాండు రోడ్డుల్లో వ్యాపారస్తులపై దుకాణాల ముందు వాహనాలు పార్కింగ్ అంటూ కాలువకు అవతల దుకాణాలున్నా కేసులు నమోదు చేస్తూ ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. కాగా సినిమావీధిలోని ఓ బడా మాల్ ముందు రోడ్డుకడ్డంగా ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేసిని పట్టించుకోని పోలీసులు చిరువ్యాపారులపై కేసులతో భయభ్రాంతుల్ని చేయటంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో భాగస్వామ్యం: సమావేశానికి ఛాంబర్ ఆఫ్ కామర్స్ నుంచి సురేంద్ర(చిట్టి)బాబు, స్వరూప్‌లు అతిధులుగా హాజరై కిరాణ వర్తక సంఘం సభ్యులు ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. అందుకు సంఘం సభ్యులు సుముఖత వ్యక్తం చేసారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ సమావేశం మే 6న సరస్వతి ఆడిటోరియంలో నిర్వహించుటకు నిర్ణయించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా శాసనసభ్యులు సుధీర్‌రెడ్డిహాజరౌతారని సురేంద్రబాబు వివరించారు. ఇక కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత వ్యాపారస్తులకు ఎంతో గుర్తింపు ఇస్తుందని మన సమస్యలను చర్చించి పరిష్కరించుటకు అవకాశం ఉందని వివరించారు. కాగా సమావేశంలో ఓ సభ్యుడు సభ్యత్వం కోరగా సమావేశం సుముఖత వ్యక్తం చేయలేదు. కాగా తమ కిరాణ సంఘం తరపున శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డిని సత్కరించుటకు సమావేశం తీర్మానించింది, ఇక మీదట ప్రతి ఆరునెలలకొక మారు సర్వసభ్య సమావేశం జరుపుటకు సమావేశం తీర్మానించింది. రాబోవు కొత్త చట్టాలకు సంబంధించి అప్రమత్తంగా ఉంటూ ప్రభుత్వంతో సహకరించాలని సమావేశం తీర్మానించింది.





